www.aksharadarbar.com
మంగళవారం 15, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :213 | పేజీలు : 05 | వెల : 05

దేశ భద్రతలో రాజకీయాలు తగవు

- రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ కు పేరు
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- దామగుండం వద్ద రాడార్ కేంద్రానికి శంకుస్థాపన
- అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి

05

ఉత్కంఠ

- రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి
- గురువారం హస్తినాలో సీడబ్ల్యూసీ సమావేశం
- అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,
- మల్లికార్జున ఖర్గేతో రేవంత్ భేటీ అయ్యే ఛాన్స్
- కేబినెట్ విస్తరణ, నామినేటెట్ పోస్టుల భర్తీపై క్లారిటీ..!
- గ్రీన్ సిగ్నల్‌తో ముఖ్యమంత్రి తిరిగి వచ్చే అవకాశం
- ఆతృతగా ఎదురుచూస్తున్న ఆశావహులు

03

ఇరిగేషన్ బిల్డింగ్ కబ్జా!

ఓపెన్ గా బెల్ట్ షాపు

నీటిపారుదల శాఖ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. భవనాలు, విలువైన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇదంతా తమ కళ్లెదుటే జరుగుతున్నా అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకాదు కబ్జాదారులకు కొందరు అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. మారుమూల ప్రాంతంలోనే కాదు మహానగరంలోనూ ఇదే పరిస్థితి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని మూడవ డివిజన్ లో ఆరెపల్లి వద్ద 163 జాతీయ రహదారి పక్కన ఉన్న ఇరిగేషన్ ఆఫీస్ భవనం ప్రస్తుతం ఆక్రమణదారుల ఆధీనంలో ఉంది. ఇది అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. ఇక్కడ ఓపెన్ గా బెల్ట్ షాపు పనిచేస్తుంది. ఒక ప్రభుత్వ భవనం బెల్ట్ షాపునకు కేరాఫ్ కావడం చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ భవనం పరిసరాల్లో ఉన్న ఇరిగేషన్ స్థలం కూడా కబ్జా అవుతోంది.

04

- అక్షరదర్బార్, హనుమకొండ

- అసాంఘిక శక్తులకు అడ్డాగా ఆరెపల్లిలోని సాగునీటి శాఖ భవనం
- భవనాన్ని ఆనుకుని తాత్కాలిక ఏర్పాట్లతో మద్యం అమ్మకాలు
- ఇరిగేషన్ భవనంలో బ్రాందీ, బీర్లు సేవిస్తున్న మద్యం ప్రియులు
- ఎనిమిదేళ్ల క్రితం వరకు ఈ భవనంలో పని చేసిన ఎస్సారెస్పీ ఆఫీసులు
- ప్రస్తుతం క్షేత్రస్థాయి విధులకు దూరంగా నీటిపారుదల శాఖ ఇంజనీర్లు
- పాడైపోతున్న భవనం... ప్రభుత్వ స్థలం కూడా కబ్జా

ఛాన్స్ ప్లీజ్!

02

ఇందిరమ్మ కమిటీల్లో చోటు కోసం నాయకుల పోటీ

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు క్రియాశీలక పాత్ర పోషించిన ఇందిరమ్మ కమిటీలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేయాలని ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. గత శనివారమే ప్రక్రియ పూర్తిచేసి పంపాల్సి ఉంది. దసరా పండుగతోపాటు ఆదివారం సెలవులు ఉండటంతో సాధ్యపడలేదు. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, బల్దియాలో కమిషనర్ వెంటనే కమిటీలు పూర్తిచేసి పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మరో రెండు రోజుల్లో కమిటీలను ఫైనల్ చేయనున్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉండే కార్యకర్తలకే ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించాలని మండల, గ్రామస్థాయిలోని పార్టీ బాధ్యులకు ఎమ్మెల్యేల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే కమిటీల్లో చోటు దక్కించుకునేందుకు పాతవాళ్లతోపాటు కొత్తగా పార్టీలో చేరిన పలువురు నేతలు ప్రయత్నిస్తున్నారు. మరోపక్క లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా ప్రాథమికంగా పూర్తయినందున ఇందిరమ్మ కమిటీలు త్వరగా పూర్తిచేసి ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- పాతకాలపు నేతలతోపాటు కొత్తగా పార్టీలో చేరిన వారు ప్రయత్నాలు
- గ్రామాలు, పట్టణాల్లో కోలాహలం
- శనివారం, ఆదివారం వరుస సెలవులతో ఎంపిక ప్రక్రియకు విరామం
- వెంటనే పూర్తిచేసి పంపాలని తాజాగా ప్రభుత్వం ఆదేశాలు
- లబ్ధిదారుల ఎంపిక ప్రాథమికంగా పూర్తి..
- త్వరలోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు..

హైదరాబాద్‌లో దారుణం

- ఐటీ ఉద్యోగినిపై ఆటోలోనే సామూహిక అత్యాచారం
- ఆటో డ్రైవర్, మరొక యువకుడి లైంగికదాడి
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు

05

గురుకులాలకు తాళాలు

చెల్లింపులు లేవని అద్దె భవనాల యజమానుల నిరసన

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఛాన్స్ ప్లీజ్

(ఇందిరమ్మ కమిటీల్లో చోటు కోసం నాయకుల పోటీ)

- పాతకాపులతోపాటు కొత్తగా పార్టీలో చేరిన వారు ప్రయత్నాలు
- గ్రామాలు, పట్టణాల్లో కోలాహలం
- శనివారం, ఆదివారం వరుస సెలవులతో ఎంపిక ప్రక్రియకు విరామం
- వెంటనే పూరిచేసి పంపాలని తాజాగా ప్రభుేత్వం ఆదేశాలు
- లబ్దిదారుల ఎంపిక ప్రాథమికంగా పూర్తి..
- త్వరలోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు క్రియాశీలక పాత్ర పోషించిన ఇందిరమ్మ కమిటీలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేయాలని ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. గత శనివారమే ప్రక్రియ పూర్తిచేసి పంపాల్సి ఉంది. దసరా పండుగతోపాటు ఆదివారం సెలవులు ఉండటంతో సాధ్యపడలేదు. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, బల్దియాలో కమిషనర్ వెంటనే కమిటీలు పూర్తిచేసి పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై అధికారులు దృష్టిసారించారు. మరో రెండు రోజుల్లో కమిటీలను ఫైనల్ చేయనున్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉండే కార్యకర్తలకే ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించాలని మండల, గ్రామస్థాయిలోని పార్టీ బాధ్యులకు ఎమ్మెల్యేల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే కమిటీల్లో చోటు దక్కించుకునేందుకు పాతవాళ్లతోపాటు కొత్తగా పార్టీలో చేరిన పలువురు నేతలు ప్రయత్నిస్తున్నారు. మరోపక్క లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా ప్రాథమికంగా పూర్తయినందున ఇందిరమ్మ కమిటీలు త్వరగా పూర్తిచేసి ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

క్రియాశీలక సభ్యులే..

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మొత్తం ఏడుగురు సభ్యులతో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కానున్నాయి. గ్రామ స్థాయిలో సర్పంచ్\ప్రత్యేకాధికారి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. స్వయంసహాయక సభ్యుల నుంచి ఇద్దరు మహిళలు, గ్రామాభివృద్ది కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించే ముగ్గురు సభ్యులు (అందులో తప్పనిసరిగా బీసీ సామాజికవర్గం నుంచి ఒక్కరు, ఎస్సీ \ ఎస్టీ సామాజికవర్గం నుంచి ఒక్కరు)గా నిర్ణయించారు. పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అదే మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్ \ ప్రత్యేకాధికారి చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సభ్యులు, అభివృద్ది పనుల్లో క్రియాశీలకంగా ఉండే ముగ్గురు సభ్యులు (అందులో బీసీ నుంచి ఒక్కరు, ఎస్సీ \ ఎస్టీ నుంచి ఒకరు), వార్డు ప్రత్యేకాధికారి కన్వీనర్‌గా ఉంటారు. లబ్ధిదారుల ఎంపికలో ఈ కమిటీలో క్రియాశీలక పాత్ర పోషించనున్నాయి.

సభ్యుల బాధ్యతలివే..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారుల్లో అవగాహన కల్పించడం, చైతన్యం తీసుకురావడం, ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంలో లబ్ధిదారులకు అండగా నిలవడం, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందించడం తదితర బాధ్యతలను ఈ కమిటీలు నిర్వర్తించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా కమిటీల జాబితాను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు జిల్లా కలెక్టర్లకు సమర్పించాలని, శనివారంలోగా కలెక్టర్లు కమిటీలను ఏర్పాటుచేయాలని ఆదేశించింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రులను సంప్రదించి కలెక్టర్లు ఆయా కమిటీలను ఖరారు చేయాలని స్పష్టంచేసింది. కాగా, శనివారం దసరా, ఆదివారం వరుస సెలవులు రావడంతో రెండు రోజులు బ్రేక్ పడింది. ఈ క్రమంలోనే మరో రెండు, మూడు రోజుల్లోనే కమిటీలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఫైనల్ చేయనున్నారు.

ముగిసిన లబ్దిదారుల ఎంపిక..

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో ఇక లబ్ధిదారులను ఎంపిక చేసే పనిలో పడింది. గ్రామాలు, పట్టణాల్లో అర్హులను గుర్తించేందుకు స్థానిక నాయకత్వం కసరత్తు పూర్తిచేసినట్లు సమాచారం. పథకం లక్ష్యం నీరుగారి పోకుండా ఇండ్లు కట్టుకునేందుకు సిద్దంగా ఉన్నవారి జాబితా సిద్ధంచేశారు. డబ్బులు లేవన్న కారణంతో నిర్మాణం ఆగిపోకుండా బేస్‌మెంట్ లెవల్ నిర్మించుకునే స్తోమత ఉన్నవాళ్లను ఈ పథకానికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

పోటాపోటీ..

ఇందిరమ్మ కమిటీలో చోటు కోసం గ్రామాలు, పట్టణాల్లో నేతల మధ్య పోటీ నెలకొంది. మొదటి నుంచి పార్టీలో కీలకంగా పనిచేసినవారితోపాటు కొత్తగా చేరిన వారు సైతం ఇందిరమ్మ కమిటీలో చోటు దక్కించుకునేందుకు ఆసక్తి కనబర్చుతున్నారు. దీంతో కమిటీల కూర్పు స్థానిక నాయకులకు సవాల్‌గా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ఉండటంతో ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు ప్రక్రియ అధికారులకు కష్టసాధ్యంగా మారింది.

సమీకృత గురుకుల పాఠశాలకు

భూమిని పరిశీలించిన కలెక్టర్

త్వరలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనుల ప్రారంభం

అక్షర్ దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజిపేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థి

దుగ్గొండి, అక్షరదర్బార్ : రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు దుగ్గొండి మండల కేంద్రంలోని ఆదర్శవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆదర్శవని విద్యా సంస్థల చైర్మన్ నగనబోయిన రవి మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శవాణి పాఠశాల ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ ఈనెల 14న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ _19 రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మా ఆదర్శవాణి పాఠశాలకు చెందిన విద్యార్థి బొమ్మ గాని సాయి నిహాల్ 57 కేజీల విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడన్నారు.ఈనెల 16 17 తేదీలలో హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయిలో పోటీలలో రాణించి మన జిల్లాకు మంచి

పేరు తీసుకురావాలనికోరారు.అనంతరం జరిగిన అభినందన సమావేశంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయి నిహాల్ నీ పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం బృందం శాలువాతో సన్మానించి సత్కరించారు ఈకార్యక్రమంలో ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి కోచ్ ఇటికాల దేవేందర్ పీఈటీలు కార్తీక్, అంజద్ పాష, విజయ్, చైతన్య, చందనలతో పాటు తదితరులు పాల్గొన్నారు

100 పడకల ఆస్పత్రిని త్వరగా పూర్తిచేయాలి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వాసుపత్రిను త్వరగా పూర్తి చేయాలని పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ హస్పటల్ పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని, ప్రజల సౌకర్యం ఏర్పాటు చేసిన ప్రభుత్వ హస్పటల్ ను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం
15.10.2024

ఉత్కంఠ

రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

- గురువారం హస్తినాలో సీడబ్ల్యూసీ సమావేశం
- అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,
- మల్లికార్జున ఖర్గేతో రేవంత్ భేటీ అయ్యే ఛాన్స్
- కేబినెట్ విస్తరణ, నామినేటెట్ పోస్టుల భర్తీపై క్లారిటీ..!
- గ్రీన్ సిగ్నల్‌తో ముఖ్యమంత్రి తిరిగి వచ్చే అవకాశం
- ఆతృతగా ఎదురుచూస్తున్న ఆశావహులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి రేపు హస్తినకు చేరుకోనున్నారు. ఎల్లుండి అక్కడ జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావే శానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ సమావే శంలో తెలంగాణ కాంగ్రెస్‌తోపాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించను న్నారు. ప్రధానంగా మహారాష్ట్ర, జార్కండ్ ఎన్నికల్లో పార్టీ గెలుపుపై సమాలోచనలు చేయనున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికా ర్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే ఛాన్స్ ఉంది. పీసీసీ కార్యవర్గంతోపాటు మంత్రివర్గ విస్తరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. అంతేగాక నామినెటెడ్ పదవుల పందేరంపైనా క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎం ఢిల్లీ టూర్‌పై ఆశావహుల్లో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

త్వరలోనే మంత్రివర్గ విస్తరణ...

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి దాదాపు 10 నెలలు గడుస్తున్నా రాష్ట్ర కేబినెట్ మాత్రం ఇంకా భర్తీ కాలేదు. ఇంకా ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. మంత్రి వర్గంలో ముఖ్యమైన విద్యాశాఖకు ఇప్పటి వరకు మంత్రి లేడు. దీనిపై పలుమార్లు ప్రతిప క్షాలు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు చేసినా.. చేస్తున్నా కాంగ్రెస్ మాత్రం పెద్దగా స్పందించడంలేదు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తానే మిగిలిన శాఖలకు మంత్రిని అని ఓ మీడియా సమావేశంలో బహిరంగ ప్రకటన చేశారు. కాగా అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇంకా నామినేటెడ్ పదవులు, మంత్రివర్గం విస్తరణ కాకపోవడం అనేక చర్చలకు దారి తీస్తోంది. ఈక్రమంలోనే ఈ కామెంట్లకు ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని అధిష్టానం యోచిస్తున్నట్లు ప్రచారం జరుగు తోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకొని రాగానే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని పార్టీ నేతలు భావిస్తున్నారు.

పదవుల కోసం ఎదురుచూపులు...

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం తమ ఎమ్మెల్యే టికెట్లను వదులుకున్న నేతలు, పార్టీ కోసం పని చేసిన నేతలు, ఇతర పార్టీల్లో నుంచి కాంగ్రెస్‌లోకి వలసొచ్చిన నేతలు.. ఇలా అందరి చూపు నామినేటెడ్ పోస్టులపైనే ఉంది. దసరాలోపే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తారని వార్తలు వచ్చినా అమలుకాలేదు. దీంతో ఆశావహులంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు హస్తినాలో ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలోనే నామినేటెడ్ పదవులు, మంత్రివర్గ విస్తరణపై ఎల్లుండి జరిగే సమా వేశంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందని గాంధీ భవన్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్ సంగెం : సంగెం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుండెటి సంజీవ ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేని అనాథగా మారింది. దీంతో గ్రామంలోని వాట్సాప్ గ్రూపు సభ్యులు రూ.13,620 సేకరించి మృతుని భార్య, కొడుకు అందించారు. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబానికి కొండంత అండగా ఉండి ఆర్థికంగా భరోసా కల్పించి దాతలు ద్వారా ఆర్థిక సాయం దాతల ద్వారా సేకరించి నందుకు పులి రాజశేఖర్ కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్య దాతలు మెట్టిపల్లి రమేష్, గుండేటి కుమార్ స్వామి, ఆగపాటి రాజు,గుం డేటి శ్రీకర్, పులి సాంబయ్య,గుండేడి కృష్ణ, గుండేటి కుమార్, లక్ష్మణ్, తదిరులు పాల్గొన్నారు.

సమాజానికి మార్గదర్శకులు రచయితలే.

తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి

నర్సంపేట, అక్షర దర్బార్ : సమాజానికి మార్గదర్శకులు,రచయితలు మాత్రమే అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేటలో జరిగిన సమావే శంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలి స్తుందని, ప్రతి రచయిత నిత్యం వివిధ పత్రికలకు సమాజాన్ని జాగృతం చేసే రచనలు చేసి సమాజ నిర్మా ణానికి కృషి చేయాలన్నారు.

రతన్ టాటా గొప్ప మానవతావాది

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

గిర్నీబావిలో రతన్ టాటా కి ఘన నివాళులు

దుగ్గొండి అక్షర దర్బార్ : రతన్ టాటా గొప్ప మానవతావాదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ వ్యాపార దిగ్గజం, గొప్ప మానవతా వాది, ఉన్నతశ్రేణి మహనీయుడు రతన్ టాటాకి కాంగ్రెస్ పార్టీ దుగొండి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతని తాత అత్యంత సేవా తత్వరుడని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, జ్యోతి వరంగల్ బ్యూరో, టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సురెన్స్ సీనియర్ మేనేజర్ లింగా రెడ్డి, గిర్నిబావి గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి వెంకటేశ్వర్లు, చలపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి , నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, దుగ్గొండి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కార్యదర్శి కొరె రాజేష్, మండల నాయకులు అజ్మీర తిరుపతి, బండారి ప్రకాష్, కూచన నాగరాజు , మల్లేష్, యూత్ నాయకులు మ్యాక అశోక్, రాజబాబు, గోపి పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా వ్యాపారిపై కేసు నమోదు

దుగ్గొండి, అక్షర దర్బార్ : నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న గుట్కా వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంక టేశ్వర్లు మంగళవారం తెలిపారు. వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ ఏరియాలో పాన్ షాపులు కిరాణం షాపులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేయగా మండలంలోని స్వామి రావుపల్లి గ్రామంలో రాజమౌళి కిరాణం షాపు తనిఖీ చేయగా అందులో సుమారు 17600 గుట్కా లభించినట్లు తెలిపారు. పట్టుకున్న గుట్కాలు సీజ్ చేసి కిరణ షాప్ యజమాని దాసరి రాజమౌళి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో గుట్కా గంజాయి మరియు పిడిఎస్ రైస్ అమ్మి నట్టు తెలిసినట్లయితే వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుట్కా గంజాయి మరియు పిడిఎస్ రైస్ అమ్మి న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు..

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండలంలోని ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని వెటర్నరీ డాక్టర్ రాజాబాబు అన్నారు. నేటి నుండి నవంబర్ 15 వరకు మండ లంలోని ఆయా గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామని తెలిపారు. ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవా లని లేనిచో వైరస్ వల్ల అంటు వ్యాధులు పశువులకు ప్రబలి మరణించే ఆస్కారం ఉంటుందని ఆయన వివరించారు. రైతులు పాడి పశువు లకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని ఆయన అన్నారు.

ఇరిగేషన్ బిల్డింగ్ కబ్జా!

(ఓపెన్ గా బెల్ట్ షాపు)

- అసాంఘికశక్తులకు అడ్డాగా ఆరెపల్లిలోని సాగునీటి శాఖ భవనం
- భవనాన్ని ఆనుకుని తాత్కాలిక ఏర్పాట్లతో మద్యం అమ్మ కాలు
- ఇరిగేషన్ భవనంలో బ్రాందీ, బీర్లు సేవిస్తున్న మద్యం ప్రియులు
- ఎనిమిదేళ్ల క్రితం వరకు ఈ భవనంలో పని చేసిన ఎస్సారెస్పీ ఆఫీసులు
- ప్రస్తుతం క్షేత్రస్థాయి విధులకు దూరంగా నీటిపారుదల శాఖ ఇంజనీర్లు
- పాడైపోతున్న భవనం... ప్రభుత్వ స్థలం కూడా కబ్జా

అక్షరదర్బార్, హనుమకొండ : నీటిపారుదల శాఖ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. భవనాలు, విలువైన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇదంతా తమ కళ్లెదుటే జరుగుతున్నా అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకాదు కబ్జాదారులకు కొందరు అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. మారుమూల ప్రాంతంలోనే కాదు మహానగరంలోనూ ఇదే పరిస్థితి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని మూడవ డివిజన్ లో ఆరెపల్లి వద్ద 163 జాతీయ రహదారి పక్కన ఉన్న ఇరిగేషన్ ఆఫీస్ భవనం ప్రస్తుతం ఆక్రమణదారుల ఆధీనంలో ఉంది. ఇది అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. ఇక్కడ ఓపెన్ గా బెల్ట్ షాపు పనిచేస్తుంది. ఒక ప్రభుత్వ భవనం బెల్ట్ షాపునకు కేరాఫ్ కావడం చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ భవనం పరిసరాల్లో ఉన్న ఇరిగేషన్ స్థలం కూడా కబ్జా అవుతుంది.

ప్రభుత్వ నిధులతో...

కాకతీయ మెయిన్ కెనాల్ పై ఆరెపల్లి సమీపంలో క్రాస్ రెగ్యులేటర్ ఉంది. డీబీఎం– 28, 29, 30, 31 కాలువలకు నీరు విడుదల చేసేందుకు ప్రభుత్వం ఈ రెగ్యులేటర్ నిర్మించింది. షెటర్లతో కూడిన ఈ రెగ్యులేటర్ తోపాటు డీబీఎం– 28, 29, 30, 31 కాలువల పరిధిలోని సుమారు 50 వేల ఎకరాల ఆయకట్టుకు ఎస్సారెస్పీ నీటి నిర్వహణ కోసం ఆరెపల్లి వద్ద జాతీయ రహదారి పక్కన గల ఎస్సారెస్పీ స్థలంలో ప్రభుత్వం 20 ఏళ్ల క్రితం భవనం నిర్మించింది. స్థానికంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సాగునీటి శాఖ ఇంజనీర్లకు అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో అప్పట్లో దీని నిర్మాణం కోసం దాదాపు రూ.4.50 లక్షలు వెచ్చించింది. ప్రధానంగా డీబీఎం– 31 పరిధిలోని 31 కెనాల్ తో పాటు ఈ కెనాల్ పరిధిలోని వన్–ఆర్ కాలువకు సంబంధించిన రెండు సబ్ డివిజన్ కార్యాలయాలు 2004 నుంచి ఈ భవనంలో పనిచేశాయి. రెండు సబ్ డివిజన్ల అధికారులు, ఇంజనీర్లతో పాటు 16 మంది వర్క్ ఇన్స్పెక్టర్లు, మరో పదహారు మంది లష్కర్లు ఈ కార్యాలయం కేంద్రంగా విధులు నిర్వహించారు. ఆయకట్టుకు నీటి నిర్వహణతో పాటు ఆరెపల్లి

సమీపంలో రెగ్యులేటర్ ఉండటం, రెగ్యులేటర్ నిర్వహణ కూడా ముఖ్యమైనందున ఈ భవనంలో కార్యాలయాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 2015 వరకు.. అంటే 10 ఏళ్లకుపైగా ఈ భవనంలో ఎస్సారెస్పీకి చెందిన రెండు సబ్ డివిజన్ కార్యాలయాలు పనిచేశాయి. అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో ఈ భవనం సందడిగా ఉండేది.

ఆరెపల్లెకు రాలేక...

క్షేత్రస్థాయిలో ఆఫీస్ ఉంటే పని దినాల్లో విధులకు హాజరు కావాల్సి వస్తుందని సాగునీటి శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆరెపల్లి రావటం ఇష్టం లేక ఇక్కడి కార్యాలయాలను క్రమేణా ఎత్తేశారు. హనుమకొండ చింతగట్టు కేంద్రంగా ఉన్న ప్రధాన కార్యాలయాల భవనాల్లోకి మార్చారు. 2001లో అప్పటి ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేపట్టి నీటిపారుదల శాఖలోని విభాగాలన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చింది. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది గాని అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో మండల కేంద్రాల్లోనూ సాగునీటి శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఆరేపల్లిలో ఉన్న ఇరిగేషన్ భవనంలో మాత్రం కార్యాలయం నిర్వహణకు నీటి పారుదల శాఖ అధికారులు నిర్ణయం తీసుకోపోవటంపై విమర్శలు వెల్లువెత్తాయి. క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణకు అందుబాటులో ఆరెపల్లి వద్ద భవనం ఉన్నప్పటికీ ఇక్కడికి రాలేక హనుమకొండలో గల ఇరిగేషన్ భవనాల్లోనే ఆఫీసులు నిర్వహిస్తున్నారు. దీంతో ఆరెపల్లి వద్ద గల ఇరిగేషన్ భవనం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. ఈ భవనం వద్ద బెల్టు షాపు వెలిసింది. ఇక్కడ మద్యం అమ్మ కాలు జరుగుతున్నాయి. విక్రయదారులు ఈ భవనంలో మద్యం ప్రియులకు బ్రాందీ, బీర్లను అందజేస్తున్నారు. మద్యం ప్రియులు కూడా బాటిళ్లతో ఇక్కడికే చేరుతున్నారు. నిర్వహణ లేకపోవడం వల్ల ఈ భవనం పాడైపోతుంది. కిటికీలు లేవు. పెచ్చులూడిపోతున్నాయి. రోజురోజుకు పనికిరాకుండా తయారవుతుంది. ఇక్కడున్న విలువైన ఇరిగేషన్ స్థలంలో కొంత ఇప్పటికే కొంత కబ్జాకు గురైంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, ఆక్రమణలను చూసీ చూడనట్లుగా ఉంటుండటం చర్చనీయాంశమైంది. ఆరెపల్లి కబ్జాపై ఇరిగేషన్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కలగ చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆకేరు వాగులో ఇసుక తోడేళ్లు

- అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పట్టించుకోని అధికారులు
- ఇసుక ట్రాక్టర్ల అతివేగంతో ప్రయాణికులు భయాందోళన

అక్షర దర్బార్, తొర్రూరు: మండలంలోని మడిపల్లి శివారు ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా ఉధృతంగా కొనసాగుతుంది. మంగళవారం ఉదయం ఆకేరు వాగు ప్రవేశిస్తున్న నీటిలోంచి ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక రవాణా తొర్రూరు అధికారుల కనుసనల్లో జరుగుతుందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ట్రాక్టర్లలో ఓవర్ లోడ్ తో ఇసుక తరలింపు చేస్తున్నారు. ట్రాక్టర్ల అతివేగంతో ప్రయాణికులు బయపడుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్న ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటో..!

వాగులో ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్న అక్రమార్కులు

గురుకులాలకు తాళాలు

– చెల్లింపులు లేవని అద్దె భవనాల యజమానుల నిరసన

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో గురుకుల పాఠశాల, కళాశాలల అద్దె భవనాల యజమానులు తమ భవనాలకు తాళాలు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, కళాశాలలు సొంత భవనాలు లేకపోవడం వల్ల కొన్నేళ్ల నుంచి అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయి. ఈ భవనాల యజమానులకు నెలనెలా ప్రభుత్వం అద్దె డబ్బు చెల్లించాల్సి ఉంది. అయితే ఎనిమిది నెలలుగా తమకు ప్రభుత్వం నుంచి అద్దె డబ్బు రావడంలేదని ఈ గురుకుల పాఠశాలలు, కళాశాలలు పనిచేస్తున్న భవనాల యజమానులు మంగళవారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా తమ భవనాలకు తాళాలు వేశారు. దీంతో ఆయా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేసే విధులు నిర్వహించే ప్రిన్సిపల్ సహా ఉద్యోగులందరూ లోపలికి వెళ్లలేక బయటే ఉండిపోయారు. పండుగ సెలవులకు వెళ్లిన విద్యార్థులు కూడా సమాచారం తెలియడంతో గురుకుల పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేదు.

తొర్రూరులో..

అక్షర దర్బార్,తొర్రూరు : ఆయా గురుకులాల భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదని యజమా

తొర్రూరు : గేటుకు తాళం వేస్తున్న బిల్డింగ్ ఓనర్

నులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నెలలుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గురుకులాల భవన యజమాన్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసి యజమానులు నిరసన తెలిపారు పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, మండలంలోని నాంచారి మడూరులోని జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల డిగ్రీ కళాశాల, ఎస్టి, ఎస్సి, బిసి హాస్టల్ లకు యజమానులు మూసివేసి నిరసన తెలిపారు. దీంతో విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు అక్కడే నిరీక్షించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలల అద్దె భవనాల యాజమాన్య

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... 8 మాసాలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోతే తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని ఎనిమిది మాసాలు వేచి చూశామని తెలిపారు.

రేగొండలో..

అక్షర దర్బార్, రేగొండ: పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు గత ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసింది. అయితే పూర్తిస్థాయి సౌలతులు కల్పించడంలో, సొంత భవనాలను నిర్మించడంలో ఎలాంటి శ్రద్ధ చూపలేదు. దీంతో చాలీచాలని సౌకర్యాలతో స్టూడెంట్స్ అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు లక్షల్లో కిరాయి లు కట్టాల్సి రావడంతో ఆర్థిక భారం పెరుగుతోంది. ఏడాదికాలంగా అద్దె బకాయిలు చెల్లించనందుకు భవనాలకు తాళాలు వేశారు.తమకు అద్దె చెల్లించే విషయంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోం

లింగాలలో మహాత్మా జ్యోతిబా పూలే గురుకులానికి తాళం వేస్తున్న యాజమానులు

మంగళవారం భవనం యజమాని నల్లబెల్లి ఎం జేపీటీ గురుకుల విద్యాలయానికి తాళం వేసి తన ఆవేదన వ్యక్తం చేశాడు. దుగ్గొండి మండలం గిన్నిబాయిలో నడుపుతున్న నల్లబెల్లి ఎం జేపీటీ గురుకుల విద్యాలయం అని అద్దె భవనంలో నడుస్తుండగా గత నాలుగు నెలలుగా అద్దె చెల్లించకుండా ఉండడంతో తనకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని భవన యజమాని బయటి రాజేందర్రెడ్డి మంగళవారం ఉదయం ఉపాధ్యాయులను విద్యార్థులను రాకుండా తాళం వేశాడు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ మల్లయ్య ఉన్నతాధికారులతో మాట్లాడి సకాలంలో చెల్లించే విధంగా ఏర్పాటు చేస్తామని భవన యజమానికి హామీ ఇవ్వడంతో తాళం తీశారు. దీంతో పండుగ సెలవుల అనంతరం పున ప్రారంభమైన విద్యార్థులు ఉపాధ్యాయులు యథావిధిగా తమ విధులు నిర్వహించారు.

దేశ భద్రతలో రాజకీయాలు తగవు

- రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ కు పేరు
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- దామగుండం వద్ద రాడార్ కేంద్రానికి శంకుస్థాపన
- అభివృద్ధి కోసం కలిసిపనిచేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి

అక్షరదర్బార్, వికారాబాద్: దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం వద్ద రాడార్ కేంద్రానికి ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్ నాథ్ మాట్లాడుతూ.. రాడార్ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర సర్కార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మా ణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. అబ్దుల్ కలాం జయంతి నాడు ఈ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరగడం హర్షించదగ్గ విషయం. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ కు మంచి పేరు ఉంది. దేశ భద్రతలో రాడార్ స్టేషన్ కీలకం. కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది. రాజకీయాలు వేరు.. దేశ భద్రత వేరు. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం తగదు" అని రాజ్ నాథ్ ఉద్ఘాటించారు.

కలిసి పని చేస్తాం..

రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన ఘనత కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పిందని... ఇప్పుడు ఈ అంశంలోనూ బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో దారుణం

- ఐటీ ఉద్యోగినిపై ఆటోలోనే సామూహిక అత్యాచారం
- ఆటో డ్రైవర్, మరొక యువకుడి లైంగికదాడి
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై ఆటోలో ఇద్దరు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన నిన్న అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... సోమవారం అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలోని ఆర్సీ పురంలో ఐటీ ఉద్యోగిని ఆటో ఎక్కింది. అర్ధరాత్రి 2.30 ప్రాంతంలో ఆటో మసీద్ బండ ప్రాంతానికి చేరుకుంది. అక్కడ ఆమెపై ఆటో డ్రైవర్ తో పాటు, మరో యువకుడు ఆటోలోనే అత్యాచారం చేశారు. అనంతరం ఆమెను మసీద్ బండ వద్దే వదిలేసి పోయారు. తనపై జరిగిన అఘాయిత్యంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. మరోవైపు, ఇటీవలి కాలంలో హైదరాబాద్ లో మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

భారీగా పీడీఎస్ రైస్ పట్టివేత

అక్షర దర్బార్, పరకాల : అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్‌తో పాటు పరకాల పోలీసులను సంయుక్తంగా దాడిచేశారు. పరకాల పట్టణానికి చెందిన బుషి రఘు (51) జ్యోతి రైస్ మిల్ యజమాని తోపాటు సుకనపల్లి ఉప్పలయ్య (60) వద్ద నుండి లోడ్ చేస్తున్న సుమారు 2, 63.000 రూపాయల విలువ గల 101 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాళ్లు తరలించే సిద్ధంగా ఉంచిన టాటా ఏస్ వాహనం ఏపీ 01 వై 3418 జప్తు చేశారు. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పరశబోయిన కుమారస్వామి వద్ద నుండి ఒక లక్ష 17 వేల రూపాయల విలువ గల 45 క్వింటాల బియ్యంతో పాటు టీఎస్-02-యు డి-1338 వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. అదేవిధంగా నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య ఇంటి వద్ద డంపు చేసిన 39వేల విలువగల 15 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పరకాల, నడికూడ మండలలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించి అక్రమ లబ్ధి పొందుతున్నట్లు విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను, అశోక్ లేలాండ్ వాహనాన్ని తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.